# "నీవు తిరిగి జన్మించాలి"

# (3:1-36)

పూర్తిగా విరుద్ధంగా ఉన్న విషయాలలో కొన్ని సార్లు మనం కొద్ది వ్యత్యాసాన్నే చూస్తాం. మేము క్రొత్తగా పెండ్లి చేసికొన్న దినాల్లో నేను నా భార్య కలిసి మా స్నేహితుని సందర్శించిన సంగతి జ్ఞాపకం వస్తుంది. ఈ యువత కాలేజీలో నా భార్యకు బెస్ట్ ఫ్రెండ్స్‌లో (మంచి స్నేహితురాండ్రలో) ఒకతె – తాను కూడా అప్పుడే వివాహం చేసికొంది మేము ఆమె భర్తను గూర్చి వినాలని ఆతురతపడుతున్నాం. మేము ఎంతగా ప్రయత్నించినా ఆమె భర్తను మేము చూడలేకపోయాం, చెప్పడానికి కూడా ఆమెకు ఏమీ లేకుండా పోయింది. చివరిగా, "అతని గూర్చి మాకు చెప్పు! అతడెలా ఉంటాడు?" అని నా భార్య ఒకే పట్టున ఆమెను అడిగింది! "నీవు ఒకని పొందావు గదా! నీకే తెలియాలి" అని ఆమె బదులిచ్చింది. భర్తగా, ఒక స్త్రీ ఆలోచించే దానికంటె పురుషులలో తప్పక ఎక్కువ వ్యత్యాసముంటుందని నేను నిరీక్షిస్తున్నా!

విశ్వాస విషయంలో ఆలాటి విధానానికి వ్యతిరేకంగా యోహాను 3 హెచ్చరిస్తుంది. "విశ్వాసమంటే విశ్వాసమే" లేక "విశ్వాసాలన్నీ ఒక్కటేయని" నీవు చెప్ప శోధింపబడవచ్చు. నీకొదేము అను ఒక మనుష్యుడు యేసును ఎదుర్కొనడంలో నిజమైన విశ్వాసము తక్కువ రకమైన లేక నకిలీ విశ్వాసం మధ్యనున్న వ్యత్యాసాన్ని గుర్తించడంలోని లోపము సవాలు చేయబడింది. యోహాను సువార్త విశ్వాసం పుట్టించడానికి వ్రాయబడింది (20:31), తాను కలిగించడానికి ప్రయత్నిస్తున్న విశ్వాసాన్ని యోహాను జాగ్రత్తగా నిర్వచించడం అతనికి చాల ప్రాముఖ్యం.

యోహాను 3 యొక్క పఠనారంభం 2:23లోనే కావాలి. పస్కా పండుగ సమయంలో యేసు యెరూషలేములో ఉన్నట్టు అక్కడ చెప్పబడింది. ఆ పండుగ జరుగుతూ ఉండగా, ప్రభువు సూచక క్రియలు చేస్తున్నాడు, ప్రజలు ఆయనయందు విశ్వాసముంచుతున్నారు. వివరణలో ఈ పాయింటు వద్దకు వచ్చేసరికి, తాను ఏమి సాధించనుద్దేశించాడో యేసు దాన్ని సాధిస్తున్నట్టు కన్పిస్తుంది. "అయితే యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు" (2:24).

### విశ్వాసము కాని విశ్వాసము

కడకు వారి విశ్వాసంలో ఎక్కడ ఉండాలని ప్రభువు కోరాడో ఆదిలో యేసునందు విశ్వసించినవారు అక్కడ లేరు. వారికి విశ్వాసం ఉంది, అయితే యేసు నిజంగా ఎవరై

యున్నారో సంపూర్ణంగా అర్థం చేసికొనడానికి వారికుండిన విశ్వాసం అనుమతించదు. తన్ను గూర్చియు, దేవుని రాజ్యమును గూర్చియు ఎక్కువగా సమాచారం అందించాలని ప్రభువు కోరుకున్నాడు గాని, ఎక్కువ మంది జన సమూహాలలో ఆలాటి భావాలను చర్చించడం కష్టం. అందువలన ఒంటరిగా, రాత్రివేళ ప్రభువైన యేసు, నీకొదేములకు మధ్య జరిగిన ఎదుర్కోలును తిరిగి చెప్పడంవలన నిజమైన క్రైస్తవ విశ్వాసాన్ని గూర్చి ప్రభువు యొక్క బోధను యోహాను తెలియజేశాడు.

యోహాను సువార్తలో మాత్రమే కన్పించే నీకొదేము "యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యుడొకడుండెను" అంటూ పరిచయం చేయబడ్డాడు (3:1). "అధికారి" అనే పదం సన్హెడ్రిన్ సభలో సభ్యుడైయున్నట్టు సూచిస్తుంది. ఆ కాలంలో యూదులను ఏలిన 70 మందితో కూడిన సభ అది. అధికారము, ఐశ్వర్యము, ఘనత అనేవి ఆ పదవిలో వస్తాయి. ఈ విధంగా యూదుల సమాజంలో నీకొదేము ఒక శ్రేష్ఠమైన సభ్యుడై ఉన్నాడు. ప్రభువైన యేసు అతనిని "ఇశ్రాయేలీయుల బోధకుడని" కూడా సూచించాడు (3:10). నీకొదేము వంటి అంతస్థులో ఉన్నవారు, సాధారణంగా యేసుకు భయంకరమైన శత్రువులుగా నిలిచారు. నీకొదేమైతే హృదయ పరిశోధన చేసికొనే వ్యక్తియై ఉన్నాడు. గనుక నిజంగా ఆయన ఎవరైయుంటారో తెలిసికొనగోరినవాడై రాత్రివేళ అతడు యేసు వద్దకు వస్తాడు.

విశ్వాసపు పలుకులతో నీకొదేము యేసుతో తన సంభాషణను ఆరంభించాడు. "–(రబ్బీ) బోధకుడా, నీవు దేవునియొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పెను" (3:2). యేసు అద్భుతకరమైన సూచనలను జరిగించినవాడనియు, ఆయన దేవుని యొద్దనుండి శక్తి పొందినవాడనియు అతడు ఆయనను గూర్చి చెప్పాడు. ప్రభువైన యేసు నీకొదేముకు యిచ్చే ప్రత్యుత్తరం ఈ లేఖన భాగాన్ని తొలిగా చదివేవానికి దిగ్భ్రమ కలుగవచ్చు. సాధారణంగా మనం ఏమి ఎదురు చూస్తామంటే – "వందనాలు నీకొదేమూ, సన్హెడ్రిన్‌లో మీ స్నేహితుల మధ్య ఈలాటి అంగీకారం ఎక్కువ మందికి లేదని ఎరిగి నీ కాంప్లిమెంటును, ప్రోత్సాహకరమైన నీ మాటలను నేను అభినందిస్తున్నా"నని చెప్పాలని. అయితే ఉన్నపాటునే యేసు నీకొదేము మీద విరుచుకు పడినట్టు, "–ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (3:3).[1]

ప్రత్యేకించి ప్రభువు *anothen* అనే గ్రీకు పదం ఉపయోగించడంలో నీకొదేము తికమక పడియుంటాడు; "మరల" లేక "పైనుండి"[2] అనేది దాని భావం. ఆ సంభాషణ దాదాపు రెండు భాషల్లో అన్నట్టు వినిపిస్తుంది. ప్రభువైన యేసు "పైనుండి వచ్చిన" భాషలో మాట్లాడుతున్నాడు, నీకొదేము "భూసంబంధమైన" భాషలో మాట్లాడుతున్నాడు (3:31). దేవుని శక్తివలన ఆత్మసంబంధమైన క్రొత్త జన్మ అవసరమని యేసు ప్రకటించాడు, భౌతికంగా ఒకడు తల్లి గర్భంలోనికి ఎలా ప్రవేశించి జన్మింపగలడో గ్రహించడానికి ప్రయత్నిస్తున్నాడు! యేసును రాత్రివేళ దర్శించ వచ్చినవానికి నజరేతునుండి వచ్చిన బోధకుని గూర్చి తెలిసికోవాలని మెచ్చుకోదగిన కుతూహలం ఉండగా, అతడు కేవలం

మానవ భావంతోనే ఆలోచిస్తున్నవాడై, దేవుని రాజ్యములోనికి యింకను ప్రవేశింపనివాడై ఉన్నాడు. యేసు నీకొదేమును ఎదుర్కొని, పొడిచి, సవాలు చేస్తూ ఉండగా ఆయన సత్యాన్ని నిర్వచించాడు. ఆరంభంగా, ఏది దేవుని రాజ్యము కాదో స్పష్టంగా రెండు సంగతులను ఆయన సూచించాడు.

**మతాచారమైన మతం కాదు**

"మతము" అనే పదం అనేకమైన భావాలను కలిగిస్తుంది. నిశ్చయమైన రూపంలో, అది "దేవుని సేవించి ఆరాధించడమైయుంది"[3] వ్యతిరేకార్థపు పక్షంలో, "మత సంబంధమైన గుణగణాలు, విశ్వాసాలు, ఆచరణలకు సాధనంగా" అది సూచిస్తుంది.[4] ఈలాటి భావాన్ని యేసు తీవ్రంగా ఎదిరించి, పైనుండి కలిగే క్రొత్త జన్మవలన మాత్రమే దేవుని రాజ్యంలో ప్రవేశింప వీలుపడుతుందని ఆయన వక్కాణించాడు. తన స్థాయి యొక్క పరిస్థితిని బట్టి, నీకొదేము ధర్మశాస్త్రాన్ని తూచా తప్పక గైకొనేవాడైయున్నాడు. ధర్మశాస్త్రం అనుసరించితేనే దేవుని రాజ్యంలో ప్రవేశింప చాలదని ప్రభువు చెప్పాడా? తప్పకుండా! తన మనస్సును భూసంబంధమైన ఆలోచనలతో నింపుకున్న నీకొదేముకు ప్రభువు చెప్పింది అర్థం కాలేదు.

తిరిగి జన్మించాలి/పైనుండి జన్మించాలని ప్రభువు ప్రకటనకు నీకొదేము కలతచెందిన ప్రత్యుత్తరమియ్యగా, "క్రొత్తగా జన్మించాలి" అనే మాటలను – "నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించాలని" ఆయన తన భావాన్ని తిరిగి తెలిపాడు (3:5). "నీటిమూలముగాను ఆత్మ మూలముగాను" అనే భావన బాప్తిస్మాన్ని సంభాషణలోనికి తెచ్చింది.[5] "నీళ్లు" అంటే అతడు శుద్ధి చేయబడాలని భావం. ఆలాటి ఉద్దేశం కనీసం నీకొదేముకు తారుమారుగా ఉంది, ఒకవేళ అది అతనికి అవమానకరంగా కూడా ఉండవచ్చు.

ప్రభువైన యేసు యొక్క వ్యక్తిగతమైన పరిచర్యకు ముందుగా, ఒక అన్యజనుడు యూదుడు కాగోరి నిర్ణయించుకొంటే, యూదా మతంలో బాప్తిస్మం సాధారణంగా ఆచరింపబడుతూనే ఉంది. యూదుడు (ప్రొసలైట్) కావాలంటే – సున్నతి, బలి, బాప్తిస్మము అనే మూడు కార్యాలు అవసరమే. యూదుల సెన్‌హెడ్రిన్ సభలో నాయక స్థానంలోని సభ్యుడు బాప్తిస్మం పొందడమనేది యోచింపరానిది. దేవుని రాజ్యంలో ప్రవేశించడం అంటే (రూల్స్‌ను) గైకొనడం లేక చట్టాలను పాటించడం కాదు, దేవుని యెదుట తగ్గింపబడిన హృదయం కలిగియుండి, దేవుని దృష్టికి నూతనమైనదిగా చేయబడినట్లు దాన్ని మార్చడానికి పరిశుద్ధాత్మను పని చేయనిచ్చేదై ఉండాలని యేసు నిర్బంధపరచాడు.

బాధల్లో చిక్కుకొనకుండా ఉంటే, యితరులకు హాని చేయకుంటే దేవుడు సంతోషిస్తాడనే భావన నేడు పలువురిలో ఉంది. అలాటి భావనకు వ్యతిరేకంగా ఈ లేఖన భాగం ధీమాగా నిలుస్తుంది. యేసు మన ఎదుట నిలిచి, మన కండ్లలోనికి చూస్తూ, తాను నీకొదేముకు తెలిపినట్టే, "నీవు క్రొత్తగా జన్మించాలి!" అని అంటున్నాడు.

**అది రహస్యపు లేక వ్యక్తిగతపు ఒప్పుదల కాదు**

నీకొదేము యేసు వద్దకు రాత్రివేళ ఎందుకు వచ్చియుంటాడనుకుంటావు? వారిరువురికి కేవలం అది ఎక్కువ అనుకూల సమయమైనందువలననా? రబ్బీలు తరచుగా ఉపదేశించునట్లు అది పరిశీలనకు ఎక్కువ ఆదర్శమైన సమయమని ఎంచినందుననా? పట్టపగలు నీకొదేము యేసు వద్దకు వచ్చుటకు భయపడినందుననా? యోహాను యొక్క రచనలలో చీకటి కీలకమైన భావనయై ఉంది, మరియు రాత్రివేళ అనేది యింకను ఆత్మ సంబంధమైన చీకటిలో ఉన్నవానికి రాత్రి సందర్శనము తగినదైయుంది (యోహాను 3:19-21). అతడు యింకను అధికారపు అంతస్థును ఆనుకొనియున్నాడు. ప్రభువైన యేసుతో తనకున్న కుతూహలం బహిరంగం కాకుండ చూచుకొంటున్నట్టున్నాడు. నీటిమూలంగాను ఆత్మమూలంగాను జన్మించాలని ప్రభువు నీకొదేముకు తెలిపినప్పుడు, మిగతా విషయాలతో పాటు, నమ్మమనియు, అతని నమ్మకాన్ని బహిరంగంగా బాప్తిస్మమనే కార్యమందు కనుపరచుమనియు పిలుపునిచ్చాడు. తల్లి గర్భంలోనికి మరల ప్రవేశించే దానివలెనే ఈ ఆలోచనయు నీకొదేము యొక్క ఆలోచనకు అధిగమించినదై ఉంది!

యోహాను సువార్తలో నీకొదేము మరి రెండు సార్లు కన్పిస్తాడు. తరువాత, పర్ణశాలల పండుగ సమయంలో సెన్‌హెడ్రిన్ సభ కూడి - యేసును బంధించి చంపాలనే ప్రయత్నంలో ఉన్నప్పుడు వారిమధ్య నీకొదేము ఉన్నట్టు కన్పిస్తాడు (7:50-52). ఆ సమయంలో, యేసునందు తనకున్న ఆలోచన విషయంలో యింకా నెమ్మదిగానే ఉన్నాడు. అయితే, ఆ సభవారు యేసుకు నియమం ప్రకారమైన విధానంలో విచారణ చేయాలని మాత్రం ధైర్యంగా మాట్లాడాడు. సెన్‌హెడ్రిన్‌లోని మిగిలిన సభ్యులనుండి అతడు వాడివేడిని అందుకున్నాడు: "నీవును గలిలయుడవా?" కావు గదా! అంటూ వారు త్రిప్పికొట్టారు (7:52). అలాటి విషపూరితమైన ప్రత్యుత్తరాన్ని బట్టి, నీకొదేము యింకను రహస్యమైన శిష్యుడుగానే ఉన్నట్టు కన్పిస్తాడు. ప్రభువైన యేసు మృత దేహాన్ని సమాధి చేసే సమయంలో నీకొదేము కడసారిగా కన్పిస్తాడు (19:39, 40). ఆ సమయంలో అతడు యేసు యొక్క మరియొక రహస్య శిష్యుడైన అరిమతయియ యోసేపుతో కూడ కన్పిస్తాడు. వారు యేసు దేహమును సిద్ధపరచి సమాధిలో ఉంచుతారు. ఈ రచన యొక్క అంతంలో, రాత్రివేళ తాను ప్రభువును దర్శించినప్పుడు ఆయన నీకొదేముకు ఏమి సెలవిచ్చాడో, దాన్ని "బహిరంగంగా చేయడానికి" అతడు సిద్ధపడినవాడై తన విశ్వాసంతో ముందుకు వచ్చాడు.

యోహాను సువార్తలో నీకొదేము ప్రత్యక్షమైన ముమ్మారు కూడా అభివృద్ధి స్పష్టంగా కన్పించినందువలన, బహిరంగంగా తమ విశ్వాసాన్ని కనుపరచడానికి కష్టపడుతున్నవారు ధైర్యం తెచ్చుకొనడానికి మనోహరమైన మాదిరిగా అతడు నిలిచియుంటాడు. క్రొత్త జన్మకు సంబంధించిన బాప్తిస్మమనేది దాని స్వభావాన్ని బట్టియే బహిరంగమయ్యింది. మనము యేసుకు చెందినవారమైనట్టు అది మన తీర్మానపు ప్రకటనయై ఉంటుంది.

నేడు, మన నాగరికతలోనికి సమస్తం మల్చబడాలని వ్యత్యాసంగా కన్పించకూడదనే బలీయమైన ఒత్తిడిని మనం ఎదుర్కొంటున్నాం. "సాధారణంగా" క్రైస్తవులు కాకపోయినా

అలా "అంగీకారం పొందగోరేవారితో" మనం కొన్నిసార్లు ఎంతగానో రాజీపడవలసి వస్తుంది. అలా చేయడంవలన, బాప్తిస్మం పొందడంవలన ధైర్యంగా మనం ప్రకటించిన ఒప్పుదలనే కాదనవలసినట్లౌతుంది. ఇంతకు విషయం బూతులో, త్రాగుడో లేక అహమును కేంద్రంగా పెట్టుకున్న జీవిత విధానమో మనం విడిచి, మన విశ్వాసంతో బహిరంగానికి వెళ్లుదని యేసు పిలుపునిస్తున్నాడు!

## క్రొత్త జన్మకు నడిపించే విశ్వాసం

కన్సర్వేటివ్ విలేఖరియైన కాల్ థామస్ తన సమానుల మధ్య వార్తా పత్రికల వ్యాపారంలో గాఢమైన క్రైస్తవ దృఢ నమ్మకాలు గలవాడని తెలియబడ్డాడు. క్రైస్తవుడన బడేవాడు చిక్కుబడిన కథ ఒకటి బయటపడినప్పుడు, థామస్ యొక్క తోటి పనివారిలో ఒకడు, "కాల్, నీవు తిరిగి జన్మించిన క్రైస్తవుడవు కాదా?" అని అడిగాడట. "అంటే నీ ఉద్దేశమేమి?" అని అతడు తిరిగి ప్రశ్నించాడట. ఆ ప్రశ్నకు అర్థం అడిగినవానికే తెలియలేదట. అందువలన, "అవును, అయితే తిరిగి జన్మించడమంటే నా భావమేమో చెప్పనిమ్ము" అని థామస్ అన్నాడట.[6]

### దేవుని శక్తి

క్రొత్త జన్మ దేవుని శక్తితో ఆరంభమై ముగించబడుతుంది. పరిశుద్ధాత్మ యొక్క శక్తిని బట్టి క్రొత్త జన్మ సాధ్యమౌతుంది, లభ్యమౌతుందని ప్రభువు నీకొదేముతో చెప్పాడు (3:6–8). దేవుని వరాన్ని ఎలా పొందాలనేదానిలో మనం ఎంతగా లీనమౌతామంటే, మొదటిగా దేవుని ఆత్మ మనకు లభ్యమౌతాడనే నమ్మశక్యం కాని సంగతిని మనం మరచిపోతాం!

తిరిగి జన్మించడమనేది దేవుని శక్తియందు వేరుపారినందున, అది మనకు నిరీక్షణయు మన జీవితాలకు గుర్తింపగల మార్పును ప్రసాదిస్తుంది. చాల సంవత్సరాలుగా చూడని పాత స్నేహితులను మనం చూడ సంకల్పించినప్పుడు, వారు ఎంతగా మార్పు చెందియుంటారో ఆలోచిస్తూ ఉంటాం. సంవత్సరాలకు మునుపు వారితోను వారి ప్రాథమిక వ్యక్తిత్వంతో పరిచయం కలిగినందున, ఇరవై, నలభై సంవత్సరాల అనంతరం కూడా వారు అలాటివారే అయ్యుంటారని మనం సహజంగా ఊహిస్తాం. వారి జీవితాల్లో వారు తీవ్రమైన మార్పులు అనుభవించియుంటారా? క్రైస్తవులకైతే దాని జవాబు ప్రతిధ్వనించే "అవును!" దేవుని శక్తివలన మనం మార్చబడుతూ ఉంటాం.

### యేసునందు విశ్వాసం

క్రొత్త జన్మకు విశ్వాసమనేది తీర్మానించు లేక ప్రధానమైన విషయమై ఉంటుంది. ఈ విశ్వాసము యేసును గూర్చి కేవలం ఏదో ఒక మనో నిశ్చయం కలిగి ఉండడం కాదు సుమీ (3:2), ఆయన దేవుని కుమారుడైన క్రీస్తు అనే నమ్మికతో మనో నిశ్చయం కలిగియుండడమే (20:31). అరణ్యంలో మోషే యిత్తడి సర్పమును ఎత్తినప్పుడు

ఇశ్రాయేలీయులకు కావలసినదిగా కోరబడిన విశ్వాసంతో యేసు ఈ విశ్వాసాన్ని పోల్చాడు (3:14; సంఖ్యా. 21:4-9). వారిని అరణ్యంలోనికి తోడుకొని వచ్చినందుకు ఆ సమయంలో ఇశ్రాయేలీయులు మోషేకును దేవునికిని విరోధంగా సణుగుతున్నారు. వారి సణుగులను బట్టి విసిగిన దేవుడు సర్పము నొకదానిని చేసి స్తంభం మీద నిలుపుమని మోషేకు ఆజ్ఞ అయ్యింది. సర్పములచే కరవబడినవారు ఆ ఇత్తడి సర్పాన్ని చూచినట్టయితే, వారు చావకుందురు. అయితే ఈ కార్యానికి ఆ సర్పాన్ని చూస్తే చావరన్నంత విశ్వాసం వారికి కావాలి. అప్పుడు వారు దేవుని శక్తిని బట్టి స్వస్థపరచబడతారు. యేసు సిలువపై "ఎత్తబడ్డాడు" (12:32, 34), విశ్వాసము, విధేయతతో ఆయనను చూచినవారు కూడా దేవుని శక్తివలన రక్షింపబడతారు!

**అధికార పూర్వకంగా ప్రకటింపబడిన మనో నిశ్చయత**

దేవుని శక్తిని బట్టి క్రొత్త జన్మ సాధ్యమౌతుంది. యేసునందలి విశ్వాసంవలన ఉద్దేశం కలిగింపబడి సౌలభ్యం చేయబడుతుంది (3:16). అయినా, ఒకడు "నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించినప్పుడు" (3:5), నమ్మడానికైన తీర్మానం బహిరంగంగా బాప్తిస్మమందు ఒప్పుకున్నప్పుడు మాత్రమే అది లభ్యమౌతుంది. ఆ వ్యక్తికిని దేవునికిని మధ్య నూతన బాంధవ్యాన్ని ఆ తీర్మానంతో కూడిన కార్యం ఆరంభిస్తుంది. అంతేగాక, సంఘమనే యేసునందలి విశ్వాసులైన సమాజానికిని ఆ వ్యక్తికిని మధ్య కూడా నూతన బాంధవ్యం ఏర్పడుతుంది. క్రొత్త జన్మ అనేది నిజంగా యేసు క్రీస్తునందలి వ్యక్తిగతమైన విశ్వాసంతో కూడినదైయుంది. అయితే ఆ వ్యక్తిగతమైన విశ్వాసము బాప్తిస్మమనే బహిరంగపు కార్యమందు దానికదే వ్యక్తపరచుకొంటుంది (మార్కు 16:15, 16; అపొ. 2:38; 22:16).

## ముగింపు

మనం చదివిన లేఖన భాగంనుండి జార్జి వైట్ ఫీల్డనే వ్యక్తి (1714-70) తరచుగా ప్రసంగించేవాడని చెప్పబడింది. ఒకనాడు, "జార్జి, నీవు క్రొత్తగా జన్మించాలన్న లేఖన భాగం మీద తరచుగా ఎందుకు బోధిస్తావ్?" అని అతని స్నేహితుడు అడిగాడట. ఎందుకంటె, "నీవు క్రొత్తగా జన్మించాలి గనుక" అని అతడు గట్టిగా జవాబిచ్చాడట!

యేసు అసాధారణమైనవాడు, గొప్ప బోధకుడు, దేవుని కుమారునికంటె తక్కువ వాడని చెప్పేవారందరితో, "మీరు క్రొత్తగా జన్మించాలి" అని ఆయన అంటున్నాడు.

ప్రాథమిక మంచితనం దేవునికి చాలుననే వారందరితో, "మీరు క్రొత్తగా జన్మించాలని" యేసు అంటున్నాడు.

తమ నాగరికత మతంతో సౌఖ్యంగా ఉన్నవారందరితో, "మీరు క్రొత్తగా జన్మించాలని" యేసు అంటున్నాడు.

వ్యక్తిగతమైన, రహస్య మతాన్ని వెదకగోరేవారందరితో, "మీరు క్రొత్తగా జన్మించాలని" యేసు అంటున్నాడు.

బాప్తిస్మం అర్థ రహితమయ్యింది, అసంగతమైన చారిత్రక అవిచిష్టము లేక జ్ఞాపక చిహ్నము అనే వారందరితో యేసు, "మీరు క్రొత్తగా జన్మించాలి" అని అంటున్నాడు.

---

సూచనలు

[1]"దేవుని రాజ్యము" అనే ప్రయోగం యోహాను సువార్తలో యిక్కడ మాత్రమే మనం చూస్తాం. అదే ఉద్దేశాన్ని వ్యక్తపరచడానికి అతడు "జీవము" లేక "నిత్య జీవము" అనే పదాలను ఉపయోగించాడు. [2]3:31 చూడు. అక్కడ "పైనుండి" అనే అర్థం ఉంది. [3]*Webster's Ninth New Collegiate Dictionary* (1988), s.v. "Religion." [4]Ibid. [5]నీటిమూలంగా జన్మించడమనేది బాప్తిస్మాన్ని తెలుపుతుంది. అది యూదులకు బాగా తెలిసిన ఆచారమే. మరియు బాప్తిస్మమిచ్చు యోహానును బట్టి అది అప్పటి చర్చనీయాంశమై ఉంది. 1:25; 3:22–26; 4:1–3 చూడు. [6]"Shepherding, Servanthood and Success," *Pastor to Pastor,* vol. 13 (Colorado Springs, Colo.: Focus on the Family, 1994), sound cassette.